## ఎల్బీ స్టేడియానికి తరలిన కాంగ్రెస్ శ్రేణులు




రాజ్యాంగ పరిరక్షణ విలువలను హక్కులను ప్రతి ఒక్కరికి తెలియాలనేది మల్లిఖార్జున ఖర్గే సభ యొక్క ముఖ్య ఉద్దేశం అని కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేష్ గౌడ్ అన్నారు. శుక్రవారం అధ్యక్షులు మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఎల్బీ స్టేడియంలో నిర్వహించే రాజ్యాంగ పరిరక్షణ, గ్రామ, పట్టణ స్థాయి అధ్యక్షుల సమ్మేళనానికి



# సిద్దిపేట సంగారెడ్డి మెదక్



శనివారం 5 జూలై 2025 పేజీలు : 10


## బిఆర్ఎస్ ప్రొసిడింగ్‌పైనే
# శంకుస్థాపనలు

- కాంగ్రెస్ అభివృద్ధి శూన్యం,,,,
- రంగులు మార్చి ప్రారంభోత్సవాలు,,,,,,,,
- మెదక్ మెడికల్ కాలేజీ తెచ్చింది మేము,,,,
- వంద పడకల నుండి 50 కి కుదించారు,,,,
- 19 నెలల కాంగ్రెస్ పాలనలో ఒక్క రూపాయి రాలేదు ఎమ్మెల్యే తేలేదు,,,,
- 25 కోట్ల ఎస్ డి ఎఫ్ నిధులను తీసుకొచ్చే దమ్ముందా?
- కేసీఆర్ చేసిన పథకాలనే చెప్పుకుంటున్నారు,,,,,,
- అంతం కాదు ఆరంభం దేనినైనా ఎదుర్కొంటాం,,,,,
- అడిగిన వారిపై దౌర్జన్యాలు కేసులు ఇకనైనా మానుకోవాలి,,,,,
- ప్రజలు అమాయకులు కారు ఎప్పుడు మోసపోరు,,,,,,
- విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి.




# క్రీడలకు పెద్దపీట వేస్తాం

## ప్రతిభ కలిగిన క్రీడాకారులకు ప్రోత్సాహం
## దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బాధితులకు అండగా ఉంటుంది

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

సిగాచి పరిశ్రమను సందర్శించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి...శాఖల అధికారులతో సమీక్ష నిర్వహణ



# తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి వేడుకలు కోహెడలో ఘనంగా నిర్వహణ

**-మండల కురుమ సంఘం ఆధ్వర్యంలో ఆయన్ను స్మరించుకున్న ప్రజాప్రతినిధులు, సంఘ నాయకులు, ప్రజలు**

**కోహెడ, జూలై 04 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర సాయుధ రైతాంగ పోరాటంలో తన ప్రాణాలను అర్పించిన ఉద్యమ వీరుడు, స్వతంత్ర తెలంగాణకు బీజం వేసిన తొలి అమరుడు దొడ్డి కొమురయ్య కురుమ 79వ వర్ధంతి కోహెడ మండల కేంద్రంలోని కురుమవాడలో ఘనంగా నిర్వహించారు. మండల కురుమ సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం అత్యంత ఆత్మీయ వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న పలువురు రాజకీయ, సామాజిక, సమాజ సేవా రంగాలకు చెందిన ప్రముఖులు ఆయన సేవలను స్మరించుకుంటూ గౌరవ వందనం చేశారు.మండల కురుమ సంఘం అధ్యక్షుడు కోనే శేఖర్ కురుమ మాట్లాడుతూ,నిజాం నిరంకుశ పాలనను ఎదిరించి, వెట్టిచాకిరి నిర్మూలన కోసం, రైతుల హక్కుల కోసం పోరాడిన దొడ్డి కొమురయ్య 1946 జూలై 4న నిజాం సేనల తూటాలకు బలయ్యారు. ఆయన పోరాట స్ఫూర్తి, త్యాగమూర్తి మనందరికీ మార్గదర్శి కావాలి. తెలంగాణ చరిత్రలో ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట్ జిల్లా బిజెపి కౌన్సిల్ మెంబర్ ఖమ్మం వెంకటేశం , మాజీ జెడ్పిటిసి పొన్నాల లక్ష్మయ్య, మండల కురుమ సంఘం ఉపాధ్యక్షులు కోహెడ మల్లన్న దేవస్థానం చైర్మన్ చుక్క అశోక్ కురుమ కోహెడ మాజీ ఉపసర్పంచ్



యాద అశోక్ ,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెరుగు నరేందర్ , సిపిఐ జిల్లా నాయకులు ముంజ గోపి సీనియర్, మండల కార్యదర్శి వేల్పుల శ్రీనివాస్, బీసీ నాయకులు గోవింద్ సురేష్ ,సామాజిక సేవకులు వలస సుభాష్, మండల కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి కూకట్ల శ్రీశైలం, కోశాధికారి మీస కొమురయ్య, డైరెక్టర్లు దయ్యాల రాజయ్య, సిగిరి స్వరూప రాజమల్లు, గుడ్ల లక్ష్మ సమ్మయ్య, భూమల కనకయ్య, ఈరుమల్ల బాలయ్య, వివిధ గ్రామాలకు కురుమ సంఘం నాయకులు సూరు సత్తయ్య , బైరి మోహన్ వట్టి నరసయ్య, సూరు రాజు, ఎగుర్ల ఐలయ్య, గుడ్ల సమ్మయ్య, కనకయ్య, బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఖర్గే రాష్ట్ర పర్యటన ఉద్దేశ్యం "రాజకీయ కంటితుడుపు కోసమే

**పార్టీ విఫలమైన వాగ్దానాలను కప్పిపుచ్చడానికి చేసిన ప్రయత్నం**

**బీజేపీ ముఖ్య ప్రతినిధి, తెలంగాణ మీడియా ఇన్‌చార్జ్ ఎన్ వీ సుభాష్**

**హైదరాబాద్ :** కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే రాష్ట్ర పర్యటన ఉద్దేశ్యం "రాజకీయ కంటితుడుపు" మరియు "పార్టీ విఫలమైన వాగ్దానాలను కప్పిపుచ్చడానికి చేసిన తీరని ప్రయత్నం" అని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తెలంగాణ యూనిట్ అభివర్ణించింది. ఖర్గే రాష్ట్ర పర్యటన వల్ల గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ హామీ ఇచ్చిన "ఆరు హామీల" అమలు కోసం వారు ఇంకా ఎదురుచూస్తున్న తెలంగాణ ప్రజలకు ఖర్గే పర్యటన ఎటువంటి ప్రభావాన్ని కలిగించలేదని బీజేపీ రాష్ట్ర ప్రధాన ప్రతినిధి మరియు మీడియా ఇన్‌చార్జ్ ఎన్ వీ సుభాష్ అన్నారు."కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 18 నెలలకు పైగా అయ్యింది, అయినప్పటికీ దాని ప్రధాన వాగ్దానాలలో ఒక్కటి కూడా నెరవేరలేదు. సోనియా మరియు రాహుల్ గాంధీ వంశపారంపర్యులు ప్రజలను తప్పుదారి పట్టించారు, ఇప్పుడు వారికి మరింత చెత్త వాక్చాతుర్యం అందిస్తున్నారు" అని సుభాష్ అన్నారు. పార్టీ అధ్యక్షుడిగా ఖర్గే విశ్వసనీయతను ఆయన మరింతగా ఎగతాళి చేశారు. కర్ణాటకలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ మధ్య జరుగుతున్న నాయకత్వ పోరులో జోక్యం చేసుకునే అధికారం తనకు లేదని కాంగ్రెస్ చీఫ్ స్వయంగా అంగీకరించడాన్ని ఆయన ఎత్తి చూపారు. "ఖర్గే తన సొంత రాష్ట్రంలోని సమస్యలపై మాట్లాడలేనని చెప్పినప్పుడు, తెలంగాణ సమస్యలను పరిష్కరించడానికి ఆయనకు ఏ అధికారం ఉంది? ఇది ఆయన నిజమైన నియంత్రణ లేని వ్యక్తి అని నిర్ధారిస్తుంది" అని ఆయన అన్నారు.స్థానిక స్థాయిలో ఫలితాలను ఇవ్వకుండా ఇలాంటి సందర్శనలు చేయడం ద్వారా కాంగ్రెస్ "జుమ్లాలు మరియు టోకెనిజం"లకు పాల్పడుతోందని సుభాష్ ఆరోపించారు. "ఈ సందర్శన స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు ప్రజా సంబంధాల స్టంట్ తప్ప మరొకటి కాదు. ప్రజలు నాటకీయతను అర్థం చేసుకోవాలి మరియు నెరవేర్చని వాగ్దానాల గురించి ఖర్గేను ప్రశ్నించాలని సుభాష్ రాష్ట్ర ప్రజలకు పిలుపు నిచ్చారు.రాష్ట్రాల అంతటా కాంగ్రెస్ ప్రభుత్వాల పట్ల పెరుగుతున్న ప్రజా నిరాశను ఎత్తిచూపుతూ, హిమాచల్ ప్రదేశ్ మరియు కర్ణాటకలో కూడా దుష్పరిపాలన పార్టీ ముఖ్య లక్షణంగా మారిందని సుభాష్ అన్నారు. "కాంగ్రెస్ ఎంతకాలం తన కాళ్ళను లాగగలదని అనుకుంటుంది? ప్రాథమిక హామీలు నెరవేర్చబడటానికి ప్రజలు ఐదు సంవత్సరాలు వేచి ఉండాలని వారు ఆశిస్తున్నారా? తెలంగాణ ఓటర్లు కోపంగా ఉన్నారు మరియు రాబోయే స్థానిక పౌర ఎన్నికలలో వారు బ్యాలెట్ ద్వారా మాట్లాడతారు" అని ఆయన హెచ్చరించారు.ఖర్గే పర్యటన సందర్భంగా తెలంగాణ ప్రజలు తమ అసంతృప్తిని బహిరంగంగా వ్యక్తం చేయాలని మరియు కాంగ్రెస్ నాయకత్వాన్ని జవాబుదారీగా ఉంచాలని ఆయన విజ్ఞప్తి చేసారు.

## విద్యుత్ అంతరాయాల పట్ల అప్రమత్తంగా లేకపోతే చర్యలే

**జగిత్యాల ఎన్పీడీసీఎల్ ఎస్ఇ సుదర్శనం**

**మెట్ పల్లి :** ప్రస్తుత వర్షా కాలంలో బ్రేక్ డౌన్, విద్యుత్ అంతరాయాలు ఏర్పడినపుడు అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది సకాలంలో స్పందించి పునరుద్ధరించక పోతే కఠినమైన చర్యలు తప్పవని జగిత్యాల జిల్లా ఎన్పీడీసీఎల్ ఎస్ ఇ సుదర్శనం అన్నారు. మెట్ పల్లి లో నిర్వహించిన డివిజన్ స్థాయి సమీక్షా సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ నిరంతరాయ విద్యుత్ సరఫరా, కొత్త కనెక్షన్లు పౌర సేవా పత్రం అనుసరించి వేగంగా విడుదల చేయడం అంశాలని, తదనుగుణంగా పురాతన విద్యుత్ లైన్లు, సబ్ స్టేషన్ లలో లోపాలు సరిదిద్ది, నెట్వర్క్ ను ఆధునీకరించా లని, శాశ్వత ప్రాతిపదికన విద్యుత్ వ్యవస్థ ను బలోపేతం చేయాలని, నాణ్యమైన విద్యుత్ వినియోగదారులకు అందించడానికి కృషి చేయాలని సూచించారు.కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్ల ను మార్చే ప్రక్రియలో సిబ్బంది విధిగా ఉండాలని, రైతులను అట్టి పనులకు పురమాయించి ప్రమాదాలు కోరి తెచ్చుకోవద్దని అన్నారు. గత నెలరోజుల్లో మెట్ పల్లి డివిజన్ లో సంభవించిన విద్యుత్ ప్రమాదాలు పునరావృతం కాకూడదని,అందుకు సిబ్బంది అన్ని ముందస్తు రక్షణ చర్యలు గైకొనాలని ఆదేశించారు. ప్రతీ రోజు ఉదయం 8 గంటల్లోగా ఏఇలు తమ కార్య క్షేత్రంలో మొత్తం సిబ్బందిని ఒకేచోట సమావేశపరిచి రక్షణ సామగ్రి వాడకంపై అవగాహన కల్పించి విలువైన తమప్రాణాలు, ప్రజలు, పశువుల ప్రాణాల రక్షణకు ప్రతిజ్ఞ చేయాలని జగిత్యాల ఎన్పీడీసీఎల్ ఎస్ఇ సుదర్శనం ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి డీఈ మధుసూదన్, డిఈ టెక్నికల్ గంగారం, ఏడీఇలు మనోహర్, రఘుపతి, ఏఇలు రవి, ప్రదీప్, శివకుమార్, అజయ్ తదితరులు, ఏఏఓ భూమయ్య, సబ్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

## కురుమ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు




**చేర్యాల,జూలై 4 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 79 వర్ధంతిని పురస్కరించుకుని చేర్యాల పట్టణంలోని శుక్రవారం అంగడి బజార్ వద్ద దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కురుమ సంఘం నాయకులు మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం నాడు జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వెట్టి చాకిరికి వ్యతిరేకంగా పోరాడి చరిత్రలోనే రాక్షసరాలతో లిఖించిన అద్భుత సందర్భం అని అన్నారు. తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఎదురొడ్డి రజాకారుల తుపాకి తూటాలకు నేలకొరిగిన తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం రాష్ట్ర నాయకులు మీస సత్యనారాయణ, అందె బీరయ్య, అందె అశోక్, అందె నాని బాబు, శేవల్ల రాజయ్య, జంగిలి యాదగిరి, చెవిటి లింగం, కామల్ల అనిల్, ఈరి భూమయ్య, పోరండ్ల వెంకటేష్, కత్తుల భాస్కర్ రెడ్డి,గౌండ్ల శ్రీనివాస్, పెండ్యాల రాజు, సిద్దిరాం భద్రయ్య,అమరగొండ రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## కురుమ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు

**చేర్యాల,జూలై 4 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 79 వర్ధంతిని పురస్కరించుకుని చేర్యాల పట్టణంలోని శుక్రవారం అంగడి బజార్ వద్ద దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కురుమ సంఘం నాయకులు మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం నాడు జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వెట్టి చాకిరికి వ్యతిరేకంగా పోరాడి చరిత్రలోనే రాక్షసరాలతో లిఖించిన అద్భుత సందర్భం అని అన్నారు. తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఎదురొడ్డి రజాకారుల తుపాకి తూటాలకు నేలకొరిగిన తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం రాష్ట్ర నాయకులు మీస సత్యనారాయణ, అందె బీరయ్య, అందె అశోక్, అందె నాని బాబు, శేవల్ల రాజయ్య, జంగిలి యాదగిరి, చెవిటి లింగం, కామల్ల అనిల్, ఈరి భూమయ్య, పోరండ్ల వెంకటేష్, కత్తుల భాస్కర్ రెడ్డి,గౌండ్ల శ్రీనివాస్, పెండ్యాల రాజు, సిద్దిరాం భద్రయ్య,అమరగొండ రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రోసిడింగ్ పైనే శంకుస్థాపనలు.







కాంగ్రెస్ అభివృద్ధి శూన్యం,,,,

రంగులు మార్చి ప్రారంభోత్సవాలు,,,,,,,,,

మెదక్ మెడికల్ కాలేజీ తెచ్చింది మేము,,,,

వంద పడకల నుండి 50 కి కుదించారు,,,,

19 నెలల కాంగ్రెస్ పాలనలో ఒక్క రూపాయి రాలేదు ఎమ్మెల్యే తేలేదు,,,,

25 కోట్ల ఎస్ డి ఎఫ్ నిధులను తీసుకొచ్చే దమ్ముందా?

కేసీఆర్ చేసిన పథకాలనే చెప్పుకుంటున్నారు,,,,,,

అంతం కాదు ఆరంభం దేనినైనా ఎదుర్కొంటాం,,,,,

అడిగిన వారిపై దౌర్జన్యాలు కేసులు ఇకనైనా మానుకోవాలి,,,,,

ప్రజలు అమాయకులు కారు ఎప్పుడు మోసపోరు,,,,,,

విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి.




**రామాయంపేట జూలై 4 (ప్రజా జ్యోతి రామాయంపేట జూలై 3,,,,,**దకొత్త సీసాలో పాత సారా పోసినట్లు కాంగ్రెస్ బి ఆర్ ఎస్ యొక్క పథకాలను తమ పథకాలుగా నూతనంగా ప్రవేశపెట్టినట్లు చెప్పుకుంటున్నదని మెదక్ మాజీ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు ఆమె రామయంపేట పట్టణంలోని టిఆర్ఎస్ నూతన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలు జరిగి 19 నెలలు కావస్తున్న ఒక పైసా అభివృద్ధి జరగలేదని జరిగిందంతా శూన్యమైన అని ఆమె విమర్శించారు బిఆర్ఎస్ పార్టీ గతంలో చేసిన ప్రొసీడింగ్ ఇచ్చిన తెచ్చిన అభివృద్ధి పనులను కాంగ్రెస్ నాయకులు మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు మళ్లీ ప్రారంభోత్సవాలు శిలాఫలకాలు శంకుస్థాపనలు చేస్తూ కొబ్బరికాయలు కొట్టడం హాస్యాస్పదమని ఆమె అన్నారు రామాయంపేట పట్టణంలో గత వారం నుండి 12 వార్డుల్లో వివిధ ప్రాంతాల్లో తన హాయంలో తీసుకువచ్చిన అభివృద్ధి పనులను ప్రోసిడింగ్ ఇచ్చి చేసిన పనులపై కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే నూతనంగా ప్రకటిస్తూ తామే తీసుకువచ్చినట్లు చెప్పుకోవడం ప్రారంభోత్సవాలు నిర్వహించడం విడ్డూరమన్నారు అన్నారు రామాయంపేట మున్సిపల్ అభివృద్ధి కోసం టిఆర్పిఏ నుండి వచ్చిన 20 కోట్ల నిధుల నుండి 10 కోట్లకు ప్రోసిడింగ్ ఇచ్చిన అన్ని కార్యక్రమాలపై ఒక పైసా కూడా తీసుకురాకుండా కనీసం మంత్రులను ముఖ్యమంత్రిని కూడా కల్వకుండా సిద్ధంగా ఉన్న తన ఐయంలో ప్రొసీడింగ్ ఇచ్చిన కార్యక్రమాలపై ప్రారంభోత్సవాలు శిలాఫలకాలు కొబ్బరికాయలు కొట్టడం ఆమె ప్రశ్నించారు కెసిఆర్ హయంలో ఇచ్చిన అభివృద్ధి పనులను పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం వాడుకొంటూ తాము చేసినట్లు పాత నిధులను వాడుకుంటూ కొత్త నిధులకు ఏమాత్రం కూడా తీసుకురావడం లేదన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన వద్ద అభివృద్ధి పనులకు గాని ఎలాంటి కొత్త నిర్మాణాలకు ఒక్క పైసా లేదని బహిరంగంగా చెప్పడం ఇది బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటైన కార్యక్రమాలని ప్రజల ముందుకు కాంగ్రెస్ చేసింది అని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు కేబుల్ 33 నూతన ట్రాన్స్కో కార్యాలయాలను నిర్మించిన ఘనత తమరి అన్నారు సుమారు 30 కరెంటు కార్యాలయాలు నిర్మించినట్లు ఆమె తెలిపారు డబుల్ బెడ్ రూమ్ లకు కోటి రూపాయలతో రోడ్డు ప్రకటించి ప్రొసీడింగ్ ఇచ్చిన బిఆర్ఎస్ పార్టీ అని ఆమె అన్నారు దానిపై కూడా ఎమ్మెల్యే తన గట్టు అభివృద్ధి ప్రకటించుకొని ప్రారంభోత్సవం చేశారన్నారు మీకే దమ్ముంటే నిలిచిపోయిన 25 కోట్ల ఎస్డిఎఫ్ నిధులను తీసుకువచ్చి చేసి చూపండి అభివృద్ధి చేయండి మేము కూడా హర్షిస్తామని ఆమె అన్నారు కెసిఆర్ పై అడ్డగోలుగా మాట్లాడితే అడ్డుకున్న వారిపై కేసులు పెట్టడం దౌర్జన్యాలు చేయడం ఏమిటని ఆమె ప్రశ్నించారు కేసులు దౌర్జన్యాలు మాని ముఖ్యమంత్రి వద్దకు వెళ్లి అభివృద్ధి కొరకు నిధులు తేవాలని ఆగిపోయిన రామాయంపేట 25 కోట్ల మెదక్ 50 కోట్ల ఎస్ డి ఎఫ్ నిధులు తేవాలని ఆమె డిమాండ్ చేశారు మెదక్కు మెడికల్ కాలేజీని అసెంబ్లీలో ప్రకటింపజేసి వంద పడకల నర్సింగ్ మెడికల్ కాలేజీని తీసుకురావడం జరిగిందని ఆమె సమావేశంలో ప్రోసిడింగ్ పేపర్ను చూపించడం జరిగింది దాన్ని మెదక్ ఎమ్మెల్యే తానే మెడికల్ కాలేజీ ప్రొసీడింగ్ తెచ్చినట్లు చెప్పుకోవడం ఏంటని ప్రశ్నించారు అంతేకాక 100 పడకల మెడికల్ కాలేజీని 50 పడకల కాలేజీ గా మార్చడం జరిగిందని ఆమె అన్నారు గత ప్రభుత్వంలో ఇల్లు కూడా రాలేదన్న వాదనపై ఆమె రామాయంపేట పేదవారికి 304 ఇల్లు ఇవ్వడం జరిగిందన్నారు రామాయంపేట మెయిన్ రోడ్డు మసీద్ నుండి గాంధీ వరకు 10 కోట్ల 84 లక్షల రూపాయలతో వేసే రోడ్డులో నష్టపోయే వారికి 54 ఇండ్లను కూడా నిర్వహించిన సంగతి తెలుసుకోవాలని ఆమె గుర్తు చేశారు రామాయపేటకు డివిజన్ ను డిగ్రీ కాలేజీని తీసుకువచ్చామన్నారు డివిజన్ తీసుకువచ్చిన ఇంతవరకు గెజిట్ రాలేదన్న విలేకరుల ప్రశ్నకు ఆ పని 19 నెల నుండి ఎమ్మెల్యే గారు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు నడిపించవలసిందిగా చేయవలసిన బాధ్యత వారిదని ఆమె అన్నారు రామాయంపేట క్రీడల స్టేడియం గురించి అడిగినప్పుడు వాటికి సంబంధించి స్టేడియం నిధులు తిరిగి వెళ్ళిపోయాయని అది కూడా కాంగ్రెస్ అయం లేని జరిగిందని ఆమె ఆరోపించారు మండల పరిషత్ కార్యాలయంలోని పశువుల ఆస్పత్రి 50 సంవత్సరాల నుండి కూడా శిథిలవస్తులో ఉండి కూలిపోయిన విషయంలో ప్రశ్నించగా దానికి నిధులు కేటాయించామని కానీ ఇప్పుడు ఉన్న అధికారం నాయకులు పట్టించుకోవడంలేదని ఆమె అన్నారు ప్రజలు అమాయకులు కారని వారు ఎప్పటికీ మోసపోరని తగిన గుణపాఠం కాంగ్రెస్ పార్టీకి చెప్పడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో రామాయంపేట మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ సి ఎస్ సి సి ఎస్ చైర్మన్ భాజీ చంద్రం మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టి విజయలక్ష్మి యాదగిరి మాజీ ఎంపీటీసీ ఎస్కే హైమద్ కొండల్ రెడ్డి సుధాకర్ రెడ్డి ఉమామహేశ్వర్ ఆస్నాద్దీన్ మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన యోధుడు దొడ్డి కొమురయ్య




జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంజయ్య

**సంగారెడ్డి , జూలై 4 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** భూమికోసం,భుక్తి కోసం , వెట్టి చాకిరీ విముక్తి కోసం పోరాడి నెలకొరిగిన, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య చూపిన స్ఫూర్తిని కొనసాగించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య అన్నారు. భూమికోసం,భుక్తి కోసం , వెట్టి చాకిరీ విముక్తి కోసం పోరాడి నెలకొరిగిన, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య చూపిన స్ఫూర్తిని కొనసాగించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య అన్నారు. శుక్రవారం శ్రీ దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి సందర్భంగా పోతిరెడ్డి పల్లి చౌరస్తా కి సమీమలోవున్న దొడ్డి కొమురయ్య విగ్రహానికి , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, ఎమ్మెల్సీ అంజిరెడ్డి లు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా గ్రంథాలయ చైర్మన్ మాట్లాడుతూ .... దొడ్డి కొమురయ్య జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వ ఆదేశాలను అనుసరిస్తూ , జిల్లా కొమురయ్య వర్ధంతి కార్యక్రమాన్నీ అధికారికంగా నిర్వహించడం జరుగుతున్నాయని అన్నారు . తెలంగాణ సాయుధ పోరాటానికి తొలి అమరత్వాన్ని ఇచ్చి స్ఫూర్తినిచ్చిన వారే దొడ్డి కొమురయ్య అని అన్నారు. దొడ్డి కొమరయ్య స్ఫూర్తిని కొనసాగించాలని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం తలచుకోగానే మొదటగా గుర్తు వచ్చేది పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య అని, తెలంగాణలో భూస్వామ్యపాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు, తెలంగాణ సాయుధ రైతాంగ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అనిపేర్కొన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం ప్రారంభమడానికి భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి ఉద్యమంగా మారడానికి దొడ్డి కొమరయ్య అమరత్వమే ప్రధాన కారణమన్నారు. వీరుల గాథలు ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలనే ఉద్దేశంతో వీరుల జయంతి, వర్ధంతిలను నిర్వహించుకోవడం జరుగుతుందని అన్నారు. ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ . దొడ్డి కొమురయ్య సాయుధ పోరాటంలో నేల రాలిన తొలి అమరుడని, నిరంకుశ పాలన నుంచి స్వేచ్ఛ వాయువులు పీల్చేందుకు ఆత్మ గౌరవ పతాకాన్ని ఎగుర వేసేందుకు ప్రాణాలు పణంగా పెట్టిన గొప్ప యోధుడు కొమురయ్య అని , ఆయన చూపిన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. మహనీయుల ఆశయాలను నేటితరం ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు ప్రభు గౌడ్ మాట్లాడుతూ ఆ రోజులలో నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా భూమి భుక్తికోసం సాయుధ పోరాటం చేసి అమరుడు అయినాడని, ఆయన పోరాటానికి నిజాం సైతం వెనుక వెనుకడిగేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు . ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ అధికారి జగదీష్ , వెనుకబడిన తరగతుల సంఘం రాష్ట్రఉప అధ్యక్షుడు శ్రీ డి కృష్ణయ్య ప్రధాన కార్యదర్శి గోకుల్ కృష్ణ , జిల్లా అధ్యక్షులు పట్లోళ్ల మల్లికార్జున్ పాటిల్, జిల్లా కార్యదర్శులు, సుధాకర్ గౌడ్ పాండురంగం, కొండల్ సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితర కుల నాయకులు పాల్గోన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బాధితులకు అండగా ఉంటుంది





రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు
సిగాచి పరిశ్రమను సందర్శించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి...శాఖల అధికారులతో సమీక్ష నిర్వహణ

**సంగారెడ్డి , జూలై 4 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** సిగాచి పరిశ్రమంలో జరిగిన ప్రమాదంలో మృతిదచెందిన, గాయపడిన కార్మికుల కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బాధితులకు అండగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. శుక్రవారం ఆయన పటాన్చెరువు మండలం, పాశమైలారం పారిశ్రామిక వాడలోని సిగాచి ఫార్మా పరిశ్రమను సందర్శించారు. స్పెషల్ సెక్రటరీ రెవెన్యూ డిజాస్టర్ మేనేజ్మెంట్ శాఖ, అరవింద్ కుమార్ , పరిశ్రమలు, కార్మిక శాఖ , స్పెషల్ సెక్రటరీ దాన కిషోర్, జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరతోష్ పంకజ్, అగ్నిమాపక శాఖ అధికారుల తో పరిశ్రమలో అగ్నిమాపక శాఖ, పొల్యూషన్, డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది, పరిశ్రమల శాఖ సిబ్బంది,కంపెనీ ప్రతినిధులు ,పోలీసులు ,రెవెన్యూ అధికారులతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీక్ష జరిపారు. ప్రమాదానికి దారితీసిన కారణాలు, పరిశ్రమల భద్రతా ప్రమాణాలు, సేఫ్టీ మెకానిజం నిర్వహణపై సంబంధిత శాఖలతో ఆయన సమీక్షించారు. పరిశ్రమలో రియాక్టర్లు, డ్రైయర్లు, ఫైర్ ఫైట్ సిస్టం, ఉద్యోగుల రక్షణ మార్గాలు, ఇతర భద్రతా అంశాలపై ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ... ప్రమాదంలో గాయపడినవారికి మెరుగైన వైద్య సేవలందించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నామని స్పష్టం చేశారు. పరిశ్రమల భద్రతా ప్రమాణాలపై పూర్తి స్థాయిలో చర్యలు చేపడతామన్నారు. ప్రమాదంలో గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారి వివరాలు మృతుల వివరాలు మృతుల ఐడెంటిఫికేషన్ తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యుల కోసం ఐలా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సహాయక కేంద్రాన్ని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సందర్శించారు. బాధిత కుటుంబ సభ్యులతోమాట్లాడారు. ముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా త్వరలో మృతుల కుటుంబాలకు క్షతగాత్రుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. సహయ చర్యలు మరింత సమర్థవంతంగా సాగేందుకు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులను భాద్యత గా నిర్వహించాలి

నర్సాపూర్ అర్డీఓ మైపాల్



**కొల్చారం (ప్రజాజ్యోతి) 04 జూలై :** ఎన్నికల విధులను బాధ్యతగా నిర్వహించడానికే బి ఎల్ వో లకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆర్డీవో మైపాల్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదిక లో 33 మంది బిఎల్ ఓ లకు బూత్ స్థాయి అధికారులైన పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, వీ.ఆర్.ఎలకు అసెంబ్లీ లెవెల్ మాస్టర్ ట్రైనర్స్ (ఏఎల్ఎంటి) శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి నర్సాపూర్ ఆర్ డి ఓ మైపాల్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఎన్నికల విధులను బాధ్యతగా నిర్వహించాలని, నిష్పాక్షపాతంగా పోలింగ్ జరిగేలా చూడాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో పనిచేయాలని సూచించారు. డోర్ టు డోర్ వెరిఫికేషన్ ,ఫారం 6 ద్వారా ఓట్ల నమోదు గురించి వివరించారు. ఫారం 6ఏ, ఫారం 7, ఫారం 8. బి ఎల్ ఓ యాప్,ఓటరు హెల్ప్‌లైన్ యాప్ బి ఎల్ ఓ, సూపర్‌వైజర్లు, మాస్టర్ ట్రైనర్లు, డీటీ, తహశీల్దార్, అర్డీఓ, శిక్షణ నిర్వహించామన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్ చారి, డిప్యూటీ తహసీల్దార్ నాగవర్ధన్, ఆర్ఐ ప్రభాకర్ సూపెర్వైజర్స్ , ఏఎస్ ఓ, జూనియర్ అసిస్టెంట్ లు, ట్రైనింగ్ టీచర్స్ సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా పోలీసు కార్యాలయంలో కొణిజేటి రోశయ్య గారి 92వ జయంతి వేడుకలు

అదనపు ఎస్పీ శ్రీ ఎ. సంజీవరావ్



**సంగారెడ్డి , జూలై 4 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 92వ జయంతిని పురస్కరించుకుని జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం అదనపు ఎస్పీ ఎ. సంజీవరావ్ రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ.. కొణిజేటి రోశయ్య గారు భారత రాజకీయ వేత్త, ఈయన 1933లో గుంటూరు జిల్లా, తెనాలి మండలం, వేమూరు గ్రామంలో జన్మించారు. ఆయనకు చిన్నప్పటినుండే రాజకీయ లక్షణాలుండి విద్యార్థి నాయకునిగా ఎదిగాడు. 2009–2010, 2–సంవత్సరాల పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రిగా, అదేవిధంగా 2011 - 2016 వరకు తమిళనాడు గవర్నర్‌గా, అనంతరం రెండు నెలల పాటు కర్ణాటక గవర్నర్‌గా (అదనపు బాధ్యత) పదవి భాద్యతలు చేపట్టారు. ఆయన గతంలో అనేకసార్లు భారత జాతీయ కాంగ్రెస్ నుండి మరియు గా ఎన్నికయ్యారు. ఆయన రాజకీయ జీవితంలో అనేక మంత్రి పదవులను నిర్వహించారు అని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఇ కళ్యాణి, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, ఆర్.ఐ. డానియోల్, యస్.బి. ఎస్ఐ యాదవ రెడ్డి, మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దివంగత నేత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కేరోశయ్య జయంతి ఉత్సవ వేడుకలు నిర్వాహన

ఎంపీడీవో రమేష్ బాబు




**కల్హే ర్ 4.జులై ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం ఎంపీపీ కల్హే ర్ లో దివంగత సంయుక్త ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి. కె. రోశయ్య జయంతి వేడుకలు ఎంపీడీవో రమేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. రమేష్ బాబు మాట్లాడుతూ ఆర్థిక పరిస్థితుల్లో ముందుండి రాష్ట్రాన్ని నడిపించిన మంచి సామాజిక ఆర్థిక నిపుణుడని . ఎక్కువసార్లు రాష్ట్ర బడ్జెట్ ను ప్రవేశపెట్టిన మొదటి వ్యక్తిగా ఆయన మొదటి వరుసలో ఉంటారని.వక్తలు తెలిపారు.

# అంబేడ్కర్ అభయహస్తంను వెంటనే అమలు చేయాలి

**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు సామాజిక న్యాయానికి ఎదురవుతున్న సవాళ్ల అంశంపై సెమినార్ ఈ నెల 10 న**

**కేవీప్స్ జిల్లా కార్యదర్శి పి. అశోక్**

**కల్హే ర్. 4.జులై. ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలో ని నారాయణ ఖేడ్ లో ముఖ్యకార్యకర్తల సమావేశం నారాయణ ఖేడ్ లో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్)ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి పి.అశోక్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళిత కుటుంబాలకు అంబేద్కర్ అభయాసం ద్వారా 12 లక్షల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చిందని ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాల దగ్గరికి వస్తున్న అమలు చేయడం లేదని వెంటనే అమలు చేయాలని రాజీవ్ యువ వికాసం ద్వారా 50 వేల నుండి నాలుగు లక్షల వరకు బ్యాంకు లింకేజీ ద్వారా సబ్సిడీతో రుణాలు మంజూరు చేస్తామని దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని జూన్ రెండో తేదీ నుండి అమలు చేస్తామని చెప్పి ఇప్పటివరకు అమలు చేయలేదని వెంటనేఅర్హులైన వారందరికీ రాజీవ్ యువ వికాసం డబ్బులు విడుదల చేయాలని అర్హులందరికీ నాలుగు లక్షల వరకు ఒకే దఫాలో ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈనెల 10వ తేదీన



సంగారెడ్డి పట్టణంలో సంఘం ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు సామాజిక న్యాయానికి ఎదురవుతున్న సవాలు అనే అంశంపై సెమినార్ నిర్వహిస్తున్నామని పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొంరారి నర్సింలు సంతోష్ కుమార్ జిల్లా సహాయ కార్యదర్శిఎస్ గణపతి. అంబేద్కర్ యువజన సంఘం డివిజన్ అధ్యక్షులు బి. కన్నీరాం. సిఐటియు జిల్లా నాయకులు రమేష్ అంబేద్కర్ పూలే సేవా సమితి డివిజన్ అధ్యక్షులు ఎస్ నరసింహులు. శివనంద్ కెవిపిఎస్ మండల బాధితులు అరుణ్, మోహన్ ,విజయ్, సురేష్, తదితరులు పాల్గొన్నారు


# అంబేడ్కర్ అభయహస్తంను వెంటనే అమలు చేయాలి

**లి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు సామాజిక న్యాయానికి ఎదురవుతున్న సవాళ్ల అంశంపై సెమినార్ ఈ నెల 10 న**

**కేవీప్స్ జిల్లా కార్యదర్శి పి. అశోక్**

**కల్హే ర్. 4.జులై. ప్రజా జ్యోతి**సంగారెడ్డి జిల్లాలో ని నారాయణ ఖేడ్ లో ముఖ్యకార్యకర్తల సమావేశం నారాయణ ఖేడ్ లో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్)ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి పి.అశోక్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళిత కుటుంబాలకు అంబేద్కర్ అభయాసం ద్వారా 12 లక్షల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చిందని ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాల దగ్గరికి వస్తున్న అమలు చేయడం లేదని వెంటనే అమలు చేయాలని రాజీవ్ యువ వికాసం ద్వారా 50 వేల నుండి నాలుగు లక్షల వరకు బ్యాంకు లింకేజీ ద్వారా సబ్సిడీతో రుణాలు మంజూరు చేస్తామని దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని జూన్ రెండో తేదీ నుండి అమలు చేస్తామని చెప్పి ఇప్పటివరకు అమలు చేయలేదని వెంటనేఅర్హులైన వారందరికీ రాజీవ్ యువ వికాసం డబ్బులు విడుదల చేయాలని అర్హులందరికీ నాలుగు లక్షల వరకు ఒకే దఫాలో ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈనెల 10వ తేదీన





సంగారెడ్డి పట్టణంలో సంఘం ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు సామాజిక న్యాయానికి ఎదురవుతున్న సవాలు అనే అంశంపై సెమినార్ నిర్వహిస్తున్నామని పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొంరారి నర్సింలు సంతోష్ కుమార్ జిల్లా సహాయ కార్యదర్శిఎస్ గణపతి. అంబేద్కర్ యువజన సంఘం డివిజన్ అధ్యక్షులు బి. కన్నీరాం. సిఐటియు జిల్లా నాయకులు రమేష్ అంబేద్కర్ పూలే సేవా సమితి డివిజన్ అధ్యక్షులు ఎస్ నరసింహులు. శివనంద్ కెవిపిఎస్ మండల బాధితులు అరుణ్, మోహన్ ,విజయ్, సురేష్, తదితరులు పాల్గొన్నారు


# ఎల్బీ స్టేడియానికి తరలిన కాంగ్రెస్ శ్రేణులు

**గ్రామస్థాయి నాయకులకు సముచిత స్థానం కల్పించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం**

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేష్ గౌడ్**




**కొల్చారం (ప్రజాజ్యోతి) జులై 04:** రాజ్యాంగ పరిరక్షణ విలువలను హక్కులను ప్రతి ఒక్కరికి తెలియాలనేది మల్లికార్జున ఖర్గే సభ యొక్క ముఖ్య ఉద్దేశం అని కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేష్ గౌడ్ అన్నారు. శుక్రవారం అధ్యక్షులు మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఎల్బీ స్టేడియంలో నిర్వహించే రాజ్యాంగ పరిరక్షణ, గ్రామ, పట్టణ స్థాయి అధ్యక్షుల సమ్మేళనానికి జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్న సభకు మండలంలోని వివిధ హోదాలో ఉన్న గ్రామస్థాయి నాయకులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశ్ గౌడ్ మాట్లాడుతూ గత పాలకులచే వ్యవహార శైలి వలన రాజ్యాంగ విలువలు తెలియకుండా పోయాయని అందుకే నేడు జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దీనితోపాటు గ్రామ, పట్టణ స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులచే సమ్మేళనంతో కాంగ్రెస్ పార్టీ స్థితిగతులను తెలుసుకోవడం దేశ చరిత్రలోనే మొట్టమొదటిసారి అని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటినుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూ ముందుకు వెళుతున్నారని అన్నారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు గోవర్ధన్, మధుసూదన్ రెడ్డి, అశోక్, మాజీ సర్పంచ్ లు మాదవి శ్రీశైలం, శ్రీనివాస్,వడ్ల లక్ష్మి పతి, జనార్దన్ రెడ్డి, పహాడ్,ఆగం గౌడ్, తదితరులు ఉన్నారు.


## ఎల్బీ స్టేడియానికి తరలిన కాంగ్రెస్ శ్రేణులు

గ్రామస్థాయి నాయకులకు సముచిత స్థానం కల్పించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేష్ గౌడ్






**కొల్చారం (ప్రజాజ్యోతి) జులై 04:** రాజ్యాంగ పరిరక్షణ విలువలను హక్కులను ప్రతి ఒక్కరికి తెలియాలనేది మల్లికార్జున ఖర్గే సభ యొక్క ముఖ్య ఉద్దేశం అని కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేష్ గౌడ్ అన్నారు. శుక్రవారం అధ్యక్షులు మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఎల్బీ స్టేడియంలో నిర్వహించే రాజ్యాంగ పరిరక్షణ, గ్రామ, పట్టణ స్థాయి అధ్యక్షుల సమ్మేళనానికి జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్న సభకు మండలంలోని వివిధ హోదాలో ఉన్న గ్రామస్థాయి నాయకులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశ్ గౌడ్ మాట్లాడుతూ గత పాలకులచే వ్యవహార శైలి వలన రాజ్యాంగ విలువలు తెలియకుండా పోయాయని అందుకే నేడు జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దీనితోపాటు గ్రామ, పట్టణ స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులచే సమ్మేళనంతో కాంగ్రెస్ పార్టీ స్థితిగతులను తెలుసుకోవడం దేశ చరిత్రలోనే మొట్టమొదటిసారి అని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటినుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూ ముందుకు వెళుతున్నారని అన్నారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు గోవర్ధన్, మధుసూదన్ రెడ్డి, అశోక్, మాజీ సర్పంచ్ లు మాదవి శ్రీశైలం, శ్రీనివాస్,వడ్ల లక్ష్మి పతి, జనార్దన్ రెడ్డి, పహాడ్,ఆగం గౌడ్, తదితరులు ఉన్నారు.


## మాదకద్రవ్యాల పై విద్యార్థులకు అవగాహన

**అల్లాదుర్గం జులై 04 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం. మాదకద్రవ్యాల



వాడడం వల్ల జరిగే అనర్థాలపై శుక్రవారం మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో స్థానిక ఎస్సై శంకర్, ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంక రాజేశ్వర్ లు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో సైబర్ నేరాల కు చాలామంది గురవుతున్నారని, దీనిపట్ల ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని సూచించారు, విద్యార్థులు స్మార్ట్ ఫోన్లను మంచి కోసమే వినియోగించాలని కోరారు. విద్యార్థి దశ నుండి డ్రగ్స్ పై నియంత్రణ ఉండాలని, మత్తు పదార్థాలు వాడటం వల్ల జరిగే అనర్థాలు తెలుసుకొని, వీటిని పారద్రోలేందుకు తన వంతు కృషి చేయాలని, మంచి మార్గంలో నడవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ హెచ్ఎం స్రవంతి, ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ కార్యదర్శి రమేష్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసును చేదించిన పోలీసులు

మద్యం కు బానిసైన కొడుకును హతమార్చిన తండ్రి..

పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతిబీ
పెద్ద శంకరంపేట మండలం కమలాపురంలో గురువారం జరిగిన ఆటో డ్రైవర్ హత్య కేసును పెద్ద శంకరంపేట పోలీసులు 24 గంటల్లో చేదించారు.. సిఐ రేణుక రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం తోట సుధాకర్ ( 43) బుధవారం రాత్రి మద్యం సేవించి ఇంట్లో ఉన్న తండ్రి తోట నర్సింహులు (68) తో వరి అమ్మగా వచ్చిన లక్ష రూపాయలలో 70 వేల రూపాయలు ఇంటి ఖర్చుల కు పోగా మిగిలిన 30 వేల రూపాయల కోసం ఘర్షణకు దిగి తండ్రిని చంపేస్తానంటూ డబ్బు ఇవ్వకుంటే ఉదయంలోపు చంపేస్తానని బెదిరించడంతో అప్పటికే తన భార్య మోకాలు నొప్పులు అని హైదరాబాదుకు వెళ్లడంతో ప్రాణ భయంతో నిద్రిస్తున్న కొడుకు పై తండ్రి నర్సింలు రోకలి బండ తో భాధి హతమార్చారు.. మృతుడి సుధాకర్ భార్య రెండు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా వీళ్ళిద్దరికీ 13 ఏళ్ల మానసిక వైకల్యం గల కుమారుడు



మూడు సంవత్సరాల కూతురు ఉన్నారు.. పోలీసులు తనదైన శైలిలో విచారణ చేపట్టే గా తండ్రి నర్సింలు తానే హత్య చేసినట్టు విచారణలో వెల్లడించాడని నిందితుడుని జ్యుడీషియల్ కస్టడీ కి పంపనున్నట్లు సిఐ రేణుక రెడ్డి ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి లు తెలిపారు....

# సామాజిక న్యాయ సమరభేరి సమావేశానికి తరలి వెళ్ళిన కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలు,పి.సి.సి సభ్యులు.

**కల్హే ర్. 4.జూలై ప్రజా జ్యోతి ..** తెలంగాణ రాష్ట్ర రాజధాని హైద్రాబాద్ లో నీ ఎల్బీ స్టేడియం లో సామాజిక న్యాయ సమరభేరి సమావేశానికి జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేశ్ కుమార్ శెట్కార్, నారాయణ ఖేడ్ శాసన సభ సభ్యులు పి సంజీవరెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు వెళ్ళారు. ఈ సమావేశంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. ఈ కార్యక్రమానికి బయలు దేరిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూర్గుల పోచయ్య, గుండు నరేందర్, జి దేవదాస్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, రవీందర్ రెడ్డి, దాదే సాయిలు, నాగదర పోచయ్య, రవి తదితరులు



పాల్గొన్నారు

# సంగారెడ్డి సెంట్రల్ జైలు కంది నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆకస్మికంగా సందర్శన

**సంగారెడ్డి ,జూలై 4 , ప్రజా జ్యోతిన్యూస్ ప్రతినిధి :-**సంగారెడ్డి సెంట్రల్ జైలు కంది నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆకస్మికంగా సందర్శన. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి గారి సుచనలతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య గారు సెంట్రల్ జైలు కంది నందు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీ నందు న్యాయమూర్తి సెంట్రల్ జైలు నందు ఉన్న బెరక్స్, గదులు, వంట గది, మరియు బాత్రూంలు జైలు ఆవరణ మొత్తం తిరిగి పరిశీలించి ఖైదీలను జైలులో ఉన్న సదుపాయాలను, భోజనం గూర్చి అడిగి




తెలుసుకున్నారు అన్ని ఖైదీలు బెరక్లు క్షున్నంగా పరిశీలించి వారికీ కావాల్సిన అవసరాలు, సదుపాయాలు అన్ని అందించేలా చూడాలని జైలు సూపరింటెండెంట్ గారికి తెలియజేసారు. మరియు వారికీ ఖైదీలతో వారికీ సమయానికి బైల్స్, ములాఖత్ అందుతున్నాయా, కేసులు పరిష్కరించేందుకు న్యాయ సేవలు పొందేందుకు ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని ఖైదీలకు తెలియపరిచారు. మరియు ఖైదీలకు పెడుతున్న భోజనం రుచి చూడడం జరిగినది ఖైదీల కోసం వన్డే కూరగాయలు, బియ్యం, ఉన్న రూమ్ ని కూడా తనిఖీ చేయడం జరిగింది. జైల్లో ఉన్న లీగల్ ఎయిడ్ క్లినిక్ కూడా పరిశీలించడం జరిగింది. ఈ తనిఖీ నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య గారు , జైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కొరకుభూమి పూజ .



**ఎంపీడీవో రమేష్ బాబు . కల్హే ర్. 4.జూలై. ప్రజా జ్యోతి....** సంగారెడ్డి జిల్లాలోని కల్హేర్ మండలంలో కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమ తలపెట్టిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణం భూమి పూజ మరియు మార్క్ అవుట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పంచాయతీ కార్యదర్శి కృష్ణ చారి.ఎంపీడీఓ. రమేష్ బాబు. కల్హేర్. లబ్ధిదారులు ప్రజా నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఆయిల్ ఫామ్ పంటతో రైతులకు అధిక లాభాలు.



**అల్లాదుర్గం జూలై 04 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం. ఆయిల్ ఫామ్ పంట సాగు తో రైతులకు అధిక లాభాలు వస్తాయని లీవ్ ఫామ్ కంపెనీ టెక్నికల్ అడ్వైజర్ డాక్టర్ వైయస్ రంగనాయకులు సూచించారు. మండల కేంద్రమైన అల్లాదుర్గంలో రైతులతో అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఒకసారి పంట వేయడం వల్ల దీర్ఘకాలికంగా లాభాలు వచ్చే ఆస్కారం ఉందని, కోతులు పందుల బెడద ఈ పంటకు ఉండదని పేర్కొన్నారు. మొదటి మూడు సంవత్సరాలు అంతర్ పంటలు సాగు చేసుకుని తర్వాత మూడు సంవత్సరాలు నుండి 30 సంవత్సరాల వరకు ప్రతి 20 రోజులకు ఈ పంటతో ఆదాయం వస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లీవ్ ఫామ్ కంపెనీ అసిస్టెంట్ మేనేజర్ జాన్సన్, ఏఈఓ నవీన్ కుమార్ తదితరులున్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

అందించిన మిత్ర బృందం

**కొల్చారం (ప్రజాజ్యోతి) జూలై 4 :** మండల కేంద్రం కొల్చారం



గ్రామంలోని ఎర్రోళ్ల శ్రీనివాస్ మాతృమూర్తి గురువారం రాత్రి హార్ట్ ఎటాక్ తో మృతి చెం దారు. కాగా విషయం తెలుసుకున్న కొల్చారం గ్రామ నాయకులు, మిత్రులు మృతురాలి కుటుంబ సభ్యులకు మానవ దృక్పథంతో వారి వంతు సహాయంగా,15 వేలు. రూపాయలు అంత్యక్రియల ఖర్చులకు అందించారు. ఈ కార్యక్రమంలో పాలాట శివకుమార్ గౌడ్, జూలకంటి సంగమేశ్వర్, పట్లోరి నర్సింలు, సారా సుదర్శన్, పాలాట దుర్గాప్రసాద్ గౌడ్, మ్యాదరి సత్యనారాయణ, లింగోల చెన్నయ్య, తదితరులు ఉన్నారు.

# రెస్క్యూ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది

డిఎన్ఏ రిపోర్టుల ద్వారా గుర్తింపు ప్రక్రియ వేగవంతం

బాధిత కుటుంబాలకు తాత్కాలిక ఆర్థిక సహాయం అందజేస్తున్న ప్రభుత్వం

జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



**సంగారెడ్డి , జూలై 4 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** సిగాచి పాశమైలారం పరిశ్రమలో జరిగిన ఘోర ప్రమాదఘటన రిస్క్యూ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది. సంఘటనా స్థలంలో ఇప్పటికీ సహాయక బృందాలు పనిచేస్తున్నాయి. మిస్సయినవారి వివరాలు లభించే వరకు రెస్క్యూటీమ్‌లు శోధన కొనసాగిస్తామని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య తెలిపారులి ప్రస్తుతం ఇంకా 9 మంది ఆచూకీ లభ్యం కాలేదు. వీరి కోసం మృతదేహాల శేషాలు, వ్యక్తిగత వస్తువులు, ఆధారాలు అన్నింటినీ సేకరించి, అవసరమైన డిఎన్ఎ శాంపిల్స్ ల్యాబ్‌కు పంపించడం జరిగిందన్నారు. డంపింగ్ చేసిన ప్రాంతంలో ప్రత్యేక బృందాలు శోధన కొనసాగిస్తున్నాయి. ఇప్పటివరకు 39 మంది మృతులను డిక్లయిడ్ చేశారు. ఇందులో 5 మంది గుర్తించని మృతదేహాలకు సంబంధించి రిపోర్టులు వచ్చే వరకు వేచి చూస్తున్నామన్నారు. డిఎన్ఏ టెస్టింగ్ ప్రక్రియ వేగంగా సాగుతోంది. ఫోరెన్సిక్ ల్యాబ్ నుండి వచ్చే డిఎన్ఏ రిపోర్టులు ఆధారంగా మృతుల గుర్తింపు చేపడుతున్నారు. ఇప్పటివరకు 14 మంది మృతుల రిపోర్టుల కోసం నిరీక్షణ కొనసాగుతోంది. బాధిత కుటుంబాలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సహాయ కేంద్రం పాశమైలారం వద్ద ప్రత్యేకంగా ఒక సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. ఇక్కడ 11 మంది మిస్సింగ్ అయిన వ్యక్తుల కుటుంబీకులకు తాత్కాలికంగా వసతిని ఏర్పాటు చేశామన్నారు. వారికి అవసరమైన భద్రత, ఆహారం, ఆరోగ్య సదుపాయాలు అందిస్తున్నామని అధికారులు తెలిపారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు తాత్కాలిక తక్షణ ఆర్థిక సహాయం మృతి చెందిన కుటుంబాలకు రూ.1,00,000 చొప్పున, గాయపడ్డ వారికి రూ.50,000 చొప్పున తాత్కాలిక సహాయం వెంట వెంటనే అందజేస్తున్నామన్నారు మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించిన వెంటనే ప్రైజర్ అంబులెన్స్ ఏర్పాటుచేసి, పోలీస్ ఎస్కార్ట్‌తో వారి స్వగ్రామాలకు తరలించడం జరుగుతోంది. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు మెరుగైన వైద్యం ప్రస్తుతం 23 మంది క్షతగాత్రులు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరికి ప్రభుత్వ సూచనల మేరకు ప్రత్యేక వైద్య సిబ్బంది ఏర్పాటుచేసి మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారు. మానసికంగా, శారీరకంగా వారికి సహాయపడే విధంగా అవసరమైన కౌన్సెలింగ్ సేవలు అందజేస్తున్నామన్నారు. ప్రమాదానికి గురైన ప్రతి కుటుంబానికి సమాచారం అందించడం జరుగుతోంది. వారు సహాయ కేంద్రానికి వచ్చిన వెంటనే డిఎన్ఏ శాంపిల్స్ సేకరించడం, వారి మృతుల సమాచారం సమర్పించడం జరుగుతోంది. పారదర్శకంగా మొత్తం ప్రక్రియ నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. అధికారుల పర్యవేక్షణలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, అధికారులు సహాయక చర్యలను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. రెవెన్యూ, పోలీస్, వైద్య, ఫైర్ డిపార్ట్‌మెంట్, ఫొరెన్సిక్, డిజాస్టర్ రెస్పాన్స్ టీమ్‌లు సమన్వయంతో పనిచేస్తున్నాయి. ప్రభుత్వం బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తోంది. తక్షణ ఆర్థిక సాయం, వైద్య సహాయం, భద్రతా ఏర్పాట్లు, డిఎన్ఏ గుర్తింపు ప్రక్రియ ... అన్నింటిలోనూ అధికారులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. ఈ ప్రమాదం తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ప్రతి బాధిత కుటుంబానికి అన్ని రకాల భరోసా కల్పించే విధంగా చర్యలు తెలిపారు త్వరితగతిన మిగిలిన మిస్సింగ్ వ్యక్తులను గుర్తించే తీసుకోవాలని అధికార యంత్రాంగానికి కలెక్టర్ ఆదేశించారు .

# రెసిడెన్షియల్ విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

-విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహించరాదు

-కలెక్టర్ రాహుల్ రాజ్



**తూప్రాన్ ప్రజా జ్యోతి జులై 5** తూప్రాన్ పట్టణంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలను శుక్రవారం కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా సందర్శించి ఆహార నాణ్యత, ఇతర ప్రాథమిక సౌకర్యాలను మరియు పాఠశాల, కళాశాలలోని కిచెన్, డైనింగ్ హాల్, క్లాస్ రూమ్ లు, డార్మెటరీ, స్టోర్ రూంలను పరిశీలించారు. కిచెన్, డైనింగ్ హాల్, డార్మెటరీ, స్టోర్ రూంలను సందర్శించి, బియ్యం నిల్వలు, కూరగాయల నాణ్యతను, సరుకుల స్టాక్ ను పరిశీలించారు. వంట నూనె, పాలు, పండ్లు, కోడిగుడ్ల నాణ్యత పరిశీలించిన కలెక్టర్, కాల పరిమితి ముగిసిన వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ వినియోగించకూడదని నిర్వాహకులకు సూచించారు.ఆహార పదార్థాలు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మెనూ పట్టికను పరిశీలించి, విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు. పాఠశాల ప్రాంగణాన్ని చక్కగా ఉంచడానికి చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు చెప్పారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే హాస్టళ్లలో సౌకర్యాలను మెరుగుపరచడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన అన్నారు

## బహిరంగ సభకు తరలి వెళ్లిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**అల్లాదుర్గం .జులై 4 (ప్రజాజ్యోతి)** హైదరాబాదు లాల్ బహదూర్ స్టేడియంలో నిర్వహిస్తున్న బహిరంగ సభకు శుక్రవారం మండల పరిధిలోని బహి రన్ దిబ్బ కాంగ్రెస్ యువజన మండల నాయకులు ప్రభు, మాజీ సర్పంచ్ చెన్నప్ప ఆధ్వర్యంలో తరలి వెళ్లారు. సందర్భంగా మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, మహిళల ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ , రాజీవ్ యువ వికాస్, గృహలక్ష్మి తదితర పథకాలు అమలు చేస్తూ , అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ పట్టం కట్టుతుందని తెలిపారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకుంటుందని, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆధ్వర్యంలో అందోల్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు. సర్పంచ్ ఎంపీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి ప్రజలు అభివృద్ధికి సహకరించాలని కోరారు.. కార్యక్రమంలో బహిరన్ దిబ్బ కాంగ్రెస్ నాయకులు బసవేశ్వర్, వీరన్న, ఆంజనేయులు, పాపయ్య, తదితరులున్నారు.

## పిల్లల భద్రతపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

రెసిడెన్షియల్ పాఠశాలల్లో మెనూ పకడ్బందీగా అమలు.

జిల్లా అదనపు కలెక్టర్ నగేష్



**మెదక్ (ప్రజాజ్యోతి) 04 జూలై :** మెదక్ జిల్లా కేంద్రంలో అదనపు కలెక్టర్ నగేష్ విస్తృతంగా పర్యటించి మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల, పాఠశాల మరియు కళాశాల, గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ బాలికల డిగ్రీ కళాశాలను, అదనపు కలెక్టర్ నగేష్ శుక్రవారం పరిశీలించారు. ముందుగా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న పాఠశాలను కళాశాలను పరిశీలించి మధ్యాహ్న భోజనం, వసతి సౌకర్యాలను ఆరా తీశారు. అనంతరం గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ బాలికల డిగ్రీ కళాశాలను పరిశీలించారు. . ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యాసంస్థల పనితీరును మెరుగుపరచడం లక్ష్యంగా మౌలిక సదుపాయాల నిర్వహణను , తరగతి గదులు, వసతి గృహాలు, భోజన సౌకర్యాలు మరియు పారిశుద్ధ్య మౌలిక సదుపాయాలు బాగా నిర్వహించబడుతున్నాయా, నిర్ధారించడానికి, అనుకూలమైన అభ్యాస వాతావరణాన్ని పెంపొందించే దిశలో భాగంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని ఇందులో భాగంగా విద్యార్థులకు భోజనం నాణ్యత, పరిమాణం మరియు సకాలంలో అందజేయబడుతుందా లేదా అనేది. విద్యార్థులు మరియు సిబ్బందితో ప్రత్యక్ష సంబంధాన్ని నిర్ధారించడానికి పరిశీలించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్ర మంలో మైనారిటీ సంక్షేమ అధికారి జమ్లా నాయక్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ స్వదీప్ ఆర్సిఓ గురుకులం తదితరులు పాల్గొన్నారు.

# పొంచి ఉన్న ప్రమాదాన్ని నివారించండి

-విద్యుత్ ఇనుపస్తంభాలను తొలగించి, ప్రమాదకర ఎర్తింగ్ లకు కంచెలు వేయండి

-బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ శివశంకర్ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ అధికారి డీఈ కి వినతి పత్రం అందజేత




**అందోలు, జూలై 04, (ప్రజా జ్యోతి):** అందోల్ - జోగిపేట మున్సిపాలిటీ, అందోల్ మండల పరిధిలో ప్రమాదకరమైన ఇనుప విద్యుత్ స్తంభాలను తొలగించాలని, ఎర్తింగ్ లకు కంచెలు వేసి, పొంచి ఉన్న ప్రమాదాలను నివారించాలని బిజెపి ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ అధికారి డీఈ కి శుక్రవారం వినతి పత్రము అందజేసారు. ఈ సందర్భంగా జిల్లా కౌన్సిల్ మెంబర్ శివ శంకర్ మాట్లాడుతూ.. పట్టణంలో, మండలంలో ప్రమాదకరమైన విద్యుత్ ఇనుప స్తంభాలను తొలగించాలని, వాటి స్థానంలో సిమెంట్ స్తంభాలను ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారి డీఈ ని కోరినట్లు తెలిపారు. చాలా చోట్ల నిర్లక్ష్యంగా ఉన్న ఎర్తింగుల వల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున వెంటనే వాటికి రక్షణగా కంచెలు ఏర్పాటు చేయాలని కోరామన్నారు. కార్యక్రమం లో జిల్లా నాయకులు శివ చందర్, మాజీ జడ్పీటీసీ భూమయ్య, మండల నాయకులు పాపయ్య, కట్ట రవి, తదితరులు పాలుగోన్నారు.

# నేరడిగుంట వాసికి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటి డాక్టరేట్

కంగ్రాట్స్ నాగేంద్ర





**Incentive scheme for Agents/POSP from 01st July 2025 to 31st July 2025 - Hyderabad Region**

**Agents/POSP:**

| Retail Fresh Premium | NOP(Minimum) | Reward in Rs. |
|---|---|---|
| 1,00,000 to 1,99,999 | 3 | Ayodhya visit worth Rs. 7,500/- |
| 2,00,000 to 3,49,999 | 5 | Kerala / Jaipur worth Rs. 20,000/- |
| 3,50,000 & above | 7 | Malaysia visit worth Rs. 55,000/- |
| Every 3.5 Lakhs additional premium, eligible for additional reward of Rs. 55,000/- (Maximum Rs. 1,65,000/-) | | |

* Surprise gift for first 2500 "In-active Agents in this financial year", activated with a minimum premium of Rs.15000/-.

**Gate Criteria:** Renewal Retention (Retail Health) Premium wise to be minimum 100% (Grace period and OTR policies are also considered, if renewed in scheme period)

**Terms and Conditions:**

1. Fresh Retail Health policies with minimum Rs. 5000/- premium approved during the period 1st July 2025 to 31st July 2025 only will be considered.
2. Other Company Renewal policies with 10 Lakhs & above sum insured will be considered.
3. Positive growth in Fresh Retail Health NOP is required across all slabs.
4. Entire collected premium of Long Term policies will be considered for slab qualification.
5. GMC/GPA/OMP policies will not be considered.
6. Only EMI Premium received during the contest period will be considered.
7. Payment of rewards/incentives are strictly subject to deduction of applicable tax at source. Section 194R of Income Tax Act mandates that effective from 1st July 2022 incentives in the form of cash or kind, gifts and domestic/foreign trip/convention will attract 10% TDS for agents.
8. The Management reserves the right to modify / Alter any of the provisions of the scheme.

**Marketing Department**

**అందోలు, జూలై04, (ప్రజా జ్యోతి):** మండలంలోని నేరడిగుంట గ్రామానికి చెందిన గడ్డం శ్రీనివాస్ కుమారుడు నాగేందర్ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తెలుగు విభాగం నుంచి పిఎచ్ డి డాక్టరేట్ పొందారు. నేరడిగుంట గ్రామంలో 10 వ తరగతి వరకు చదివి, ఉన్నత విద్యకోసం సికింద్రాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్, సికింద్రాబాద్ ఉస్మానియా పీజి కళాశాలలో డిగ్రీ అభ్యసించారు. అనంతరం తెలంగాణ యూనియర్సిటీలో పీజి మాస్ కమ్యూనికేషన్ జర్నలిజం పూర్తి చేశారు. తరువాత హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటలో ఎంఏ తెలుగు పిజి చేసి, అక్కడ పిహెచ్ డీ పూర్తి చేశారు. 'తెలంగాణ ఉద్యమ చైతన్యం %-% పత్రికల పాత్ర' అనే అంశంపై తెలుగు శాఖ అధ్యక్షులు ప్రొఫెసర్ పిల్లలమర్రి రాములు ఆధ్వర్యంలో చేసిన పరిశోధనకు ఆయన డాక్టరేట్ పొందారు. ప్రధానంగా తెలంగాణ ఉద్యమ కాలంలో తాను స్వయంగా ఉద్యమంలో పాల్గొనడం పోరాటాలు చేయడం ద్వారా ఎంతో స్ఫూర్తి పొంది ఉద్యమ వార్తలు విలువైన ఉద్యమ వ్యాసాలు, సంపాదకీయాలు చదవడం ఉద్యమాన్ని అర్థం చేసుకోవడంలో పత్రికల పాత్ర చాలా ఉన్నదని గ్రహించి ఇదే అంశాన్ని పరిశోధనకు ఎంచుకున్నారు. నాగేందర్ కు డాక్టరేట్ రావడంపై యూనివర్సిటీ తెలుగు శాఖ అధ్యాపక బృందం, తోటి పరిశోధకులు నేరడగుంట మంచి పేరు తెచ్చి ఉన్నత శిఖరాలను చేరుకుంటున్న నాగేంద్రకు గ్రామస్థులు అభినందనలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు.

# విద్యార్థులు ప్రభుత్వ సదుపాయాలను వినియోగించుకోవాలి



విద్య వలన జీవితంలో మంచి మార్పు

మైనారిటీ రెసిడెన్షియల్'ను తనిఖీ

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

నర్సాపూర్ (ప్రజాజ్యోతి) విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలు వినియోగించుకుని బాగా చదువుకోవాలని, విద్య ద్వారా జీవితంలో మంచి మార్పులు సాధ్యమవుతాయని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శుక్రవారం నర్సాపూర్ పట్టణ కేంద్రంలోని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల, జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులు,డార్మెంటరీ గది, మరుగుదొడ్లు వాటి శుభ్రతను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. విద్యా సంస్థకు ఇంకా ఏమైనా వసతులు అవసరం ఉన్నాయని అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నసీమా షేక్'ను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వసతుల కొరకు మూత్రశాల, స్నానపు గదులు కావాల్సి ఉందని తెలియజేశారు. పాఠశాల కళాశాల పర్యావరణం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు అభిప్రాయపడ్డారు. కలెక్టర్ వింటా పాఠశాల కళాశాల ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## ఫారెస్ట్, రెవెన్యూ అధికారులతో ఆర్డిఓ ప్రత్యేక సమావేశం



**తూప్రాన్ ప్రజా జ్యోతి జూలై 4** తూప్రాన్ ఆర్డీవో కార్యాలయం లో ఫారెస్ట్ మరియు రెవెన్యూ భూముల వివాదాలపై ఆయా శాఖలకు సంబంధించిన అధికారులతో ఆర్డీవో జయచంద్ర రెడ్డి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఫారెస్ట్ రెవెన్యూ మధ్య ఉన్న వివాదాస్పద భూములను వెంటనే హద్దులు నిర్ణయించి పరిష్కరించాలని, అవసరమయితే జాయింట్ సర్వే నిర్వహించి వివాదం లేని భూములుగా చేయాలని,మండల తహసీల్దార్ లతో మాట్లాడుతూ ప్రతి సర్వే నంబర్ లను పరిశీలించి తగిన సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమం లో తూప్రాన్ డివిజన్ లో ఉన్న మండల తహసీల్దార్ లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, మండల సర్వేయర్లు, మరియు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అధ్యక్షుల సభలో పాల్గొన్న నాయకులు



రాయికోడ్ జులై 4 (ప్రజాజ్యోతి)లి అధ్యక్షులు (శ్రీ మల్లికార్జున ఖర్గే గారు ఎల్బీ స్టేడియం లో నిర్వహించిన జై బాపు జై బీమ్ జై సంవిదన్ కార్యక్రమం లో పాల్గొన్న రాయికోడ్ వైస్ చైర్మన్ జంబిగి వినయ్ ముదిరాజ్, వీరభద్రేశ్వర ఆలయ కమిటీ వైస్ చైర్మన్ గువ్వ భీమన్న ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు గువ్వ లక్ష్మయ్య ముదిరాజ్, రాయికోడ్ గ్రామ వీరశైవ లింగాయత్ అధ్యక్షులు బీరదర్ సంగమేశ్వర్ పాటిల్ అలాగే కంజామాల్పూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి గారు రాయికోడ్ మండల కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాజు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అడిషనల్ పి పి సన్మానించిన ఎమ్మార్పీఎస్ నాయకులు



సిద్దిపేట (ప్రజా జ్యోతి ) ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అడిషనల్ పి పి గా అపాయింట్ అయిన సందర్భంగా చింతమడక కనకయ్య ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చింతమడక యాదగిరి కొలిమి మల్లేశం, జిల్లా సెక్రటరీ ఆధ్వర్యంలో ఘనంగా శాలువా కప్పి పుష్పగుచ్ఛం శు భాకాంక్షలు తెలియడం జరిగింది కార్యక్రమంలో నాగుల ప్రశాంత్,ఏటి బాను, దాకని యాదగిరి, చిన్నపిల్లి అవినాష్, రోమల కరుణాకర్, రోమాల శ్రీనివాస్ పాల్గొన్నారు

# క్రీడలకు పెద్దపీట వేస్తాం

ప్రతిభ కలిగిన క్రీడాకారులకు ప్రోత్సాహం

దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



**రాయపోల్ జూలై 04 ప్రజా జ్యోతి.** ప్రతిభ కలిగిన గ్రామీణ క్రీడాకారులకు తగిన ప్రోత్సాహం కల్పిస్తామని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ భక్కి వెంకటయ్యతో కలిసి శుక్రవారం దౌల్తాబాద్ మండల పరిధిలోని దొమ్మాట గ్రామంలో చాముండేశ్వరి గురు దత్త పీఠం బ్రహ్మశ్రీ కొడకండ్ల శ్రీరామ చరణ్ శర్మ గురుజి ఆధ్వర్యంలో గత వారం రోజుల నుండి దుబ్బాక నియోజకవర్గ స్థాయిలో ఫైనల్ మ్యాచ్ లో ప్రథమ బహుమతి దొమ్మాట జట్టుకు రూ.20వేలు. ద్వితీయ బహుమతి దుబ్బాక జట్టుకు రూ.10000 బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతోమంది క్రీడాకారులు వివిధ రంగాల్లో నైపుణ్యం కలిగి ఉన్నారని వారికి తగిన ప్రోత్సాహం లేకపోవడం వలన క్రీడల్లో రాణించలేకపోతున్నారని. గ్రామాల్లో క్రీడలకు పెద్దపీట వేయడానికి తాను తీవ్రంగా కృషి చేశానని. మునుముందు కూడా కృషి చేస్తామని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వ హాయంలో క్రీడలకు పెద్దపీట వేసి ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసిన ఘనత తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ కే దక్కిందన్నారు. ప్రస్తుతం క్రీడా ప్రాంగణాలు అపరిశుభ్రంగా మారిపోయాయని వాటిని పట్టించుకునేవారు కరువైపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. యువత అన్ని రంగాల్లో రాణించాలని క్రీడల్లో కూడా జిల్లా. రాష్ట్రస్థాయి. జాతీయస్థాయిలో రాణించాలని ఆయన ఆకాంక్షించారు. దుబ్బాక నియోజకవర్గం లో క్రీడలకు పెద్దపీట వేసి జిల్లా స్థాయిలో టోర్నీ నిర్వహిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గం సమన్వయకర్త రణం శ్రీనివాస్ గౌడ్ తాజా మాజీ సర్పంచ్ పూజిత వెంకట్ రెడ్డి మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు సర్వ్ గారి యాదవ రెడ్డి మండల కో ఆప్షన్ హమ్మద్ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు తోట కమలాకర్ రెడ్డి మిడిదొడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వల్లాల సత్యనారాయణ మిడిదొడ్డి ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు బాల మల్లేశం గౌడ్ మిడిదొడ్డి కో ఆప్షన్ హైమద్ తాజా మాజీ ఉపసర్పంచ్ సింహాచలం జనార్దన్ రెడ్డి సుకురి లింగం ఇప్ప దయాకర్ కనకయ్య షబ్బీర్ తో పాటు టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఫలితాలు

విద్యార్థులు కష్టపడి చదువుకోవాలి

ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి



**రాయపోల్ జూలై 04 ప్రజా జ్యోతి** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం దౌల్తాబాద్ మండలంలోని తిరుమలాపూర్. హైమద్ నగర్ పాఠశాలను తనిఖీ చేశారు. అనంతరం తిరుమలాపూర్ ఉన్నత పాఠశాల పదవ తరగతి క్లాస్ రూముల్లో విద్యార్థులతో మాట్లాడుతూ ఉపాధ్యాయులు బోధిస్తున్న పాఠాలు అర్థం కాకపోతే తిరిగి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలని సూచించారు. విద్యార్థులు భయపడకుండా చదువులో బాగా చదువుకొని రాణించాలని ఆకాంక్షించారు. పాఠశాలఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణను కూడా నేర్పించాలని సూచించారు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేస్తేనే ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెరుగుతుందని అన్నారు అనంతరం పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు ఇప్పటినుంచే బాగా కష్టపడి శ్రద్ధగా చదివితేనే ఉత్తమ ఫలితాలు సాధిస్తారని సూచించారు. అదేవిధంగా మరియు ఉన్నత పలు పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం మెనుపై ఆరా తీశారు తప్పకుండా మెనూ ప్రకారమే విద్యార్థులకు భోజనం అందించాలని సూచించారు. ప్రతి ఒక్కరు తప్పకుండా సమయపాలన పాటించాలని అదేవిధంగా 15 సంవత్సరాలు దాటిన యువకులకు,వయోజనులకు తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా విద్యను అభ్యసించే అవకాశం ఉందని గ్రామంలోని యువకులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రతి మండలంలోని కూడా ప్రతి గ్రామపంచాయతీలో ఉల్లాస్ ద్వారా అభ్యాసకుల వివరాలు పొందుపరచాలని సూచించారు ఇట్టి కార్యక్రమంలో మండల విద్యాధికారి గజ్జెల కనకరాజు,గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్య పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ముత్యంరెడ్డి, ప్రశాంత్, స్వాతి సౌజన్య సి.ర్.పి లు నగేష్, కుమార్, రాజు, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## దగాపడ్డ కళాకారుడా చలో మెదక్

ఉద్యమ కళాకారుల వేదిక అధ్యక్షులు మద్దెల నర్సింలు



**సిద్దిపేట ప్రజాజ్యోతి:ఈనెల 13వ తారీకున ఆదివారం** మెదక్ జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్ లో జరగబోయే పాటల పల్లకిలో 12 గంటలు కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమ కళాకారులు అందరూ అధిక సంఖ్యలో బయలుదేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమ కళాకారుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు మద్దెల నర్సింలు సిద్దిపేటలో పోస్టర్ ను శుక్రవారం స్థానిక దగాపడ్డ కళాకారులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో రాష్ట్రం కోసం నిస్వార్ధంగా తమ కళలను గలాలను విప్పి యావత్ తెలంగాణ ప్రజలను చైతన్య పరచి రాష్ట్ర సాధనలో కీలకపాత్ర వహించిన ఉద్యమ కళాకారులు రాష్ట్రము ఏర్పడ్డాక గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన సాంస్కృతిక సారధిలో అర్హులైన ఉద్యమ కళాకారులకు ఉద్యోగాలు రాకపోవడం చాలా బాధాకరమని అన్నారు. కనుక ఈ ప్రభుత్వమైనా ఉద్యమ కళాకారులను గుర్తించి తక్షణమే ఉద్యోగాలు ప్రకటించాలి దగాపడ్డ కళాకారులను ఆదుకోవాలని కోరారు. జులై 13న ఉమ్మడి మెదక్ జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్లో జరిగే పాటల పల్లకిలో 12 గంటలు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ఉద్యమ కవి గాయకులు నేర్నాల కిషోర్, చక్రాల రఘు ఉమ్మడి మెదక్ జిల్లాలోని ఉద్యమ కళాకారులు అందరూ వస్తున్నారు కావున దగాపడ్డ కళాకారులు అందరూ వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరినారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బండకాడి గణేష్, ఉద్యమ కళాకారులు కళా ప్రసాద్, తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు పిన్నింటి దాసు, రాష్ట్ర కార్యదర్శి ఎర్రవల్లి శీనువాస్, గుండెల్లి రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య అడుగుజాడల్లో నడవాలి

– పీఏసిఎస్ డైరెక్టర్ కామల్ల భూమయ్య



**జగదేవపూర్: జూలై 04(ప్రజాజ్యోతి)** తెలంగాణ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్యను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పిఏసిఎస్ డైరెక్టర్ కురుమ సంఘం రాష్ట్ర నేత కామల్ల భూమయ్య, సిపిఐ రాష్ట్ర మాజీ కౌన్సిల్ సభ్యులు బట్టు దయానంద్ రెడ్డి అన్నారు. దొడ్డి కొమురయ్య 79 వ వర్ధంతి సందర్భంగా జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు నిర్వహించారు. అసయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో దొడ్డి కొమురయ్య తొలి అమరుడు అయ్యారని ఆయన చరిత్రను నేటి యువత తెలుసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం దొడ్డి కొమురయ్య వర్ధంతిని అధికారికంగా చేయడం హర్షనీయమన్నారు. త్వరలోనే తిగుల్ గ్రామంలో ఆయన విగ్రహాన్ని ఆవిష్కరణ ఉంటుందని వివరించారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, కురుమ సంఘం సభ్యులు నరసింహా రెడ్డి, బిక్షపతి, ఎల్లయ్య, కిష్టయ్య, బీరప్ప, బీరయ్య, కుమార్, అశోక్, నరసయ్య, జర్నలిస్టు పరశురామ్ తదితరులు పాల్గొన్నారు.

# జూలై 9 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

ఎం ఎస్ ఎల్ ఫార్మా, ఎల్ టి ఆర్ - 4 ఫార్మా యజమాన్యాలకు సమ్మె నోటీస్ అందజేసిన సిఐటియు సిద్దిపేట జిల్లా కమిటీ సభ్యులు మరాఠి కృష్ణమూర్తి



**జగదేవపూర్, జూలై 04(ప్రజాజ్యోతి)** కార్మిక కోడ్ లు రద్దు చేయాలని సిఐటియు సిద్దిపేట జిల్లా కమిటీ సభ్యులు మరాఠి కృష్ణ మూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జులై 9 న దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె జరుగుతుందని ఎస్ ఎస్ ఎస్ ఫార్మా , ఎల్ టి ఆర్ ఫార్మా కంపెనీలు లలో పని చేస్తున్న ఎంప్లాయిస్, కార్మికులు సమ్మెలో పాల్గొనాలని తెలియజేస్తూ ఎం ఎస్ ఎన్ ప్లాంట్ హెడ్ ప్రసాద్ రాజు, ఎల్ టి ఆర్ ప్లాంట్ హెడ్ కిరణ్ లకు సమ్మె నోటీసు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్, జిల్లా కమిటీ సభ్యులు మరాఠి కృష్ణమూర్తి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ 12 గంటల పని విధానం అమలు చేయాలని కుట్ర చేస్తుందని 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లు రూపొందించడం జరిగిందని అన్నారు. పెరుగుతున్న ధరలతో కార్మికుల కుటుంబాలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటు ఉంటే వేతనాలు పెంచకుండా కార్మికులపై పని భారం పెంచుతూ బానిసలుగా మార్చుతుందని అన్నారు. కనీస వేతనాలు 26 వేల రూపాయలకు పెంచాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తెలియకుండానే నియంతృత్వం అమలు జరుపుతూ కార్మికులను మోసం చేస్తుందని అన్నారు. పారిశ్రామిక యజమాన్యాల లాభాల కోసం కార్మికులందరికీ ద్రోహం చేస్తుందని అన్నారు. జులై 9 జరిగే దేశవ్యాప్త సమ్మెలో బిఎంఎస్ మినహా అన్ని కార్మిక సంఘాలు పాల్గొంటున్నయని కార్మికులందరూ విధులు బహిష్కరించి తమ నిరసన తెలియజేయాలని పిలుపునిచ్చారు. దశాబ్దాల పాటు కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను, హక్కులను భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత కార్మిక వర్గం పై ఉన్నదని అన్నారు. ఈ సిఐటియు నాయకులు వి బాల్ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## వెదజల్లే పద్ధతిలో లాభదాయకం




సిద్దిపేట( ప్రజా జ్యోతి ) డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో తిమ్మాయిపల్లి గ్రామంలోని చల్లారం రాజశేఖర్ రెడ్డి రైతు క్షేత్రంలో వరి పంటలో నేరుగా వెదజల్లే పద్ధతి గురించి డెమో చేయడం జరిగింది. ఈ పద్ధతిలో వరి సాగుచేయడం వలన విత్తన మోతాదును మరియు కూలీల ఖర్చు కలిపి ఎకరాకు 6000-8000 వరకు ఆదా చేసుకోవచ్చునని కమ్యూనిటీ ఫెసిలిటేటర్ కే. భార్గవి తెలియజేసారు. అలాగే నూతన పద్ధతులైన డ్రం సీడర్ మరియు పొడి దుక్కిలో యాంత్రిక మెట్ట వరి సాగు పద్ధతులను అవలంబించడం ద్వారా కూలీల ఖర్చు, విత్తన మోతాదు మరియు నీటి దుర్వినియోగాన్ని తగ్గించవచ్చునని తెలియజేసారు. అలాగే డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ద్వారా నంగనూరు కోహెడ మండలాల్లోని వరి రైతులకు డ్రం సీడర్ మరియు మల్టీ క్రాప్ ప్లాంటర్ మెషీన్ లను ఉంచితంగా అందుబాటులోకి తెచ్చామని తెలియజేస్తూ రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు

# అపురూపం...శాకంబరి అలంకరణ

**చేర్యాల,జూలై 4(ప్రజాజ్యోతి):**చేర్యాల పట్టణంలోని దుర్గామాత ఆలయంలో శాకాంబరీ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ప్రతి సంవత్సరం ఆషాఢ మాసం లో జరిగే ఈ ఉత్సవాలను ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రారంభించారు. వేదమంత్రాల నడుమ కలశాలలో నింపిన పుణ్య జలాలు, పంచామృతాలతో అమ్మవారికి అభిషేకాలు ఘనంగా నిర్వహించారు.శాకాంబరీ ఉత్సవాల్లో దుర్గామాత అమ్మవారిని కూరగాయలు, పూలదండలు, తమలపాకులు, పసుపుకొమ్ములు, నిమ్మకాయలు, పండ్లతో అలంకరించగా శాకాంబరీ దేవిగా దర్శనమిచ్చారు. ఈ ఉత్సవం ఆషాఢ మాసంలో సంప్రదాయబద్ధంగా జరుగుతుందని వేదపండితులు మర్మముల రామన్న తెలిపారు. ఇందులో భాగంగా శుక్రవారం తెల్లవారుజామున నుంచే అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అష్టోత్తర కళాశాభిషేకం కుంకుమార్చన కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. అమ్మవారు ఒక్కొక్క రూపంలో



భక్తులకు దర్శనమిచ్చి కనువిందు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పూజలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు ఆలయ కమిటీ నిర్వాహకులు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామస్థాయి అధ్యక్షుల సమ్మేళన సభ కు తరలి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు



**హుస్నాబాద్, జూలై 04 (ప్రజా జ్యోతి):** హైదరాబాద్ ఎల్బి స్టేడియంలో శుక్రవారం నిర్వహించిన గ్రామస్థాయి అధ్యక్షుల సమ్మేళనం సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్న తరుణంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు హుస్నాబాద్ క్యాంప్ కార్యాలయం నుండి కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. సభకు తరలి వెళ్ళిన వారిలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య , కాంగ్రెస్ నాయకులు మాజీ కౌన్సిలర్లు చిత్తారి పద్మ రవీందర్, మ్యాదరవైన శ్రీనివాస్, సరోజన, బురుగు కృష్ణ స్వామి, వివి రమణ, పూదరి శ్రీనివాస్ గౌడ్, రమేష్, గట్టు శ్రీనివాస్ గౌడ్, పచ్చిమట్ల ప్రకాష్ గౌడ్, దుబ్బాల శ్రీనివాస్, సాంబరాజు, సాగర్, శ్రీకాంత్, బోనగిరి రజిత, దండి లక్ష్మి, గడిపె బాలు, కోటి, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు ఉన్నారు.

# ఎస్సీ,ఎస్టీ,బీసీ రాజ్యాధికార ధర్మయుద్ధ సభకు విస్తృత స్పందన

దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా కోహెడలో బీసీ ఎస్సీ ఎస్టీ నేతల పిలుపు



**కోహెడ, జూలై 04 (ప్రజా జ్యోతి)**:తెలంగాణ సాయుధ రైతాంగ ఉద్యమ యోధుడు దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి సందర్భంగా కోహెడ మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి కురుమ సంఘ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ నాయకులు మాట్లాడుతూ, భూమి కోసం నిజాం ప్రభుత్వం మీద పోరాడిన కొమురయ్య స్ఫూర్తితో, బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలు తెలంగాణలో రాజ్యాధికారాన్ని సాధించాలి. అదే ఆయనకు సార్థకమైన నివాళి అవుతుంది అని అన్నారు. ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నదేంటంటే, తెలంగాణ రాష్ట్రంలో 90 ప్రజలు బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందినవారే. కానీ ఇంకా భూమిలో, రాజ్యంలో, సంపదలో వాటా లేని పరిస్థితి ఉంది. దీన్ని మార్చాలంటే రాజ్యాధికార సాధనే మార్గం. ఇందుకుగాను ఈ నెల 20వ తేదీన హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో 'రాజ్యాధికార ధర్మయుద్ధ సభ' నిర్వహిస్తున్నాం. ప్రతి బీసీ, ఎస్సీ, ఎస్టీ వ్యక్తి ఈ సభను విజయవంతం చేయాలి.ఈ సభకు సంబంధించిన కరపత్రాన్ని ఈ సందర్భంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ ఎస్సీ,ఎస్టీ బీసీ,జేఏసీ నాయకులు బోయిని సదన్, గోవిందు సురేష్, సింగిరాల కనకయ్య, అంజిబాబు, శంకర్, కోనే శేఖర్, చుక్క అశోక్, గోపాల్, వెంకటేశం, నరేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మళ్లీ కూల్చివేతలు



చేర్యాల
**జూలై4(ప్రజాజ్యోతి):**చేర్యాల పట్టణంలో రహదారి విస్తరణలో భాగంగా అడ్డుగా ఉన్న కట్టడాలను శుక్రవారం మున్సిపాలిటీ అధికారులు కూల్చివేస్తున్నారు. పట్టణంలోని గాంధీసెంటర్ వద్ద రహదారి విస్తరణ మరియు బ్రిడ్జి నిర్మాణంలో భాగంగా అడ్డుగా ఉన్న కట్టడాలను మున్సిపాలిటీ అధికారుల సమక్షంలో జెసిబిల తో కూల్చివేతలు ప్రారంభించారు.విస్తరణలో భాగంగా పట్టణంలోని ప్రజలు సహకరించాలని కోరారు. మున్సిపాలిటీ టీపీఓ కళ్యాణ చక్రవర్తి ,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు